# విజయభాను







విశాఖపట్నం, మంగళవారం 13-11-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 54 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పేదల ఆర్థికాభివృద్ధికే
# ఆదరణ-2

**పేదరికమే తెదేపా కులం**
**కుల వృత్తుల వారికి ఉపకరణాలు పంపిణీ**

**కేంద్రం అరాచకాల్ని ధైర్యంగా ఎదుర్కొంటాం**
**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



విజయవాడ: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వం తీరుపై మరోమారు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏపీ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని కేంద్రం చూసినా ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకెళు న్నామన్నారు. ఆదరణ- 2 పథకం ప్రారంభించిన సందర్భంగా కేంద్రం వైఖరిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తిత్లీ తుపానుకు కేంద్రం పైసా ఇవ్వలేదన్నారు. కడప ఉక్కు పరిశ్రమ, విశాఖకు రైల్వే జోన్, మెట్రో ప్రాజెక్టుల విషయంలో మొండి చెయ్యి చూపిందని దుయ్యబట్టారు. కేంద్రంలో మనకు అనుకూల ప్రభుత్వం వచ్చేలా రాజకీయ కార్యాచరణ చేపట్టినట్లు వివరించారు. నోట్ల రద్దుతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడ్డారన్న సీఎం.. జీఎస్టీ అమలుతో ఆర్థిక వ్యవస్థ కుదేలైందని అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితులకు కారణం భాజపా ప్రభుత్వ విధానాలేనని ఆరోపించారు. సీబీఐ, ఈడీ, ఐటీ శాఖలను ప్రత్యర్థులపై ప్రయోగిస్తూ.. ఆ వ్యవస్థల్ని నాశనం చేశారని దుయ్యబట్టారు. కేంద్రం అరాచకాల్ని ధైర్యంగా ఎదుర్కొంటామని సీఎం స్పష్టం చేశారు.

### పేదరికమే తెదేపా కులం

సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే అగ్రగామిగా ఉన్నామని చంద్రబాబు అన్నారు. ఆదరణ- 2 పథకం ప్రారంభోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఆయన కుల వృత్తుల వారికి ఉపకరణాలు పంపిణీ చేశారు. తెదేపాకు పేదరికమే కులమని.. పేదలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఆదరణ- 2 తొలి విడతలో 1.16 లక్షల మందికి రూ.1581 కోట్ల విలువైన పని ముట్లను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం నాలుగు విడతల్లో 8 లక్షల మంది లబ్ధిదారులకు రూ.4 వేల కోట్ల వ్యయంతో ఆధునిక పని ముట్లను పంపిణీ చేస్తామని తెలిపారు. చేతివృత్తులు.. కులవృత్తుల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవినీతికీ ఆస్కారం లేకుండా చేస్తున్నట్లు తెలిపారు.

### కేంద్రానిది ఉద్దేశపూర్వక మోసం

కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఆంధ్రప్రదేశ్‌కి సాయం చేయడం లేదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. సోమవారం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోఆదరణ-2 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం మాట్లాడుతూ తితలీ తుపాను బాధితులకు పూర్తిస్థాయి నిధులు ఇవ్వలేదని

తరువాయి 2లో..

## దేశ ప్రజలను కాంగ్రెస్సే
# విడదీస్తోంది

- పేద ప్రజల అభ్యున్నతికే భాజపా కృషి
- కాంగ్రెస్‌ది వారసత్వ రాజకీయం
- భాజపాతో ఎలా పోరాడాలో వాళ్లకు తెలియదు
- చత్తీస్‌గఢ్‌లో ప్రశాంత పోలింగ్
- పీఎం నరేంద్ర మోదీ



బిలాస్‌పూర్: కాంగ్రెస్ పార్టీ రాజకీయం మొదలు, చివరివరకు మొత్తం వారసత్వంతోనే నడుస్తాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. సోమవారం ఛత్తీస్‌గఢ్‌లోని రెండో దశ పోలింగ్ నిమిత్తం బిలాస్‌పూర్‌లో నిర్వహించిన భాజపా ఎన్నికల ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దేశ ప్రజలను విడగొట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ రాజకీయం ప్రారంభం, ముగింపు వారసత్వంతోనే నడుస్తోంది. కానీ భాజపా ప్రారంభం, ముగింపు మాత్రం పేద ప్రజల కోసం పని చేస్తుంది. భాజపాతో ఎలా పోరాడాలనే విషయం ఇప్పటికీ ప్రతిపక్ష పార్టీలకు తెలియడం లేదు. మేం అభివృద్ధి మీద దృష్టి పెడతాం. ఛత్తీస్‌గఢ్‌లో మీరు ఎక్కడికెళ్లినా అభివృద్ధి మీకు కనిపిస్తోంది. కానీ ప్రతిపక్షాలు మాత్రం కులం పేరుతో ప్రజలను విడగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు అని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

తరువాయి 2లో..

## టీ-శాసనసభ ఎన్నికల నగారా మోగింది

**119 స్థానాలకు నోటిఫికేషన్ విడుదల .. ప్రారంభమైన నామినేషన్ల ఘట్టం**
**డిసెంబర్ 7న ఎన్నికలు.. 11న ఫలితాలు..**



హైదరాబాద్ : తెలంగాణ శాసనసభ ఎన్నికల నగారా మోగింది. 119 శాసనసభ నియోజకవర్గాల ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ముసాయిదా ప్రతికి గవర్నర్ నరసింహన్ ఆమోదముద్ర వేశారు. అందుకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. నోటిఫికేషన్ విడుదలతో నామినేషన్ల ఘట్టం ప్రారంభమైంది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. నామినేషన్ల దాఖలుకు ఈ నెల 19 చివరి తేదీ. ఈ నెల 20న నామినేషన్లు పరిశీలించనున్నారు. 22 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది.

ప్రతీ నియోజకవర్గ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి నేతృత్వంలో నామినేషన్ల

తరువాయి 2లో..

## ప్రజాసంకల్పయాత్రలో
# జగన్‌కు భారీ భద్రత

- 100మంది పోలీసులు.. మూడంచెల భద్రత
- ఎడమ చేతిని ఎవరూ తాకకుండా చూసుకోవాలి
- వైద్యుల సూచనలు.. సలహాలు



విజయనగరం : తనపై హత్యాయత్నం జరిగినా అదరక, బెదరక... మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వచ్చి.. పాదయాత్రను కొనసాగిస్తున్న ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి పోలీసులు భారీ భద్రత కల్పించారు. గత నెల 25న విశాఖ విమానాశ్రయంలో వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నంతో పాదయాత్ర తాత్కలికంగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. 17 రోజుల విశ్రాంతి అనంతరం వైఎస్ జగన్ సాలూరు నియోజకవర్గం, పాయకపాడులో పాదయాత్రను పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా జననేతతో అడుగులో అడుగేసేవారికి ప్రత్యేక ఐడీ కార్డులు ఇస్తున్నారు. ప్రతి ఒక్కరిని తనిఖీలు చేసిన తర్వాతే ఆయన వద్దకు అనుమతినిస్తున్నారు. రాజన్న తనయుడి చుట్టూ మూడంచెల భద్రతను ఏర్పాటు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

### లంచం ఇవ్వలేదని పింఛన్ ఆపారన్నా..

పాయకపాడు, మేలపువలస, మక్కువ క్రాస్ రోడ్డు, ములక్కాయవలస

తరువాయి 2లో..




### ఓటమెరుగని అనంతకు
# నేడు తుది వీడ్కోలు

- ఆరెస్సెస్ నేతగా, ఏబీవీపీ కార్యకర్తగా విశేష సేవలు
- ఆరు సార్లు వరుసగా ఎంపీగా ఎన్నిక
- క్యాన్సర్ బాధతో చికిత్స పొందుతూ మృతి



బెంగళూరు: కేంద్ర మంత్రి, భాజపా సీనియర్ నేత అనంత్ కుమార్ (59) కన్నుమూసిన విషయం తెలిసిందే. గత కొంత కాలంగా ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన బెంగళూరులోని శ్రీశంకర ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం వేకువజామున తుదిశ్వాస విడిచారు. కొద్దిరోజుల క్రితం ఆయన అమెరికాలో, యూకేలోనూ చికిత్స పొందారు. అయితే అక్కడ చికిత్స విజయవంతం కాకపోవడంతో గతనెలలో బెంగళూరుకు తిరిగి వచ్చారు. సోమవారం తెల్లవారు జామున 2 గంటలకు ఆయన మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.

మైసూర్ వర్సిటీ నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందిన ఆయన సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. 1959 జూలై 22న బెంగళూరులో అనంత్‌కుమార్ జన్మించారు. ఆరెస్సెస్ నేతగా, ఏబీవీపీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్న ఆయన 1987లో భారతీయ జనతాపార్టీలో చేరారు. అప్పటి నుంచి ఎల్.కే అడ్వాణీకి అత్యంత సన్నిహితుడిగా పేరు తెచ్చుకున్నారు. దక్షిణ బెంగళూరు పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి 1996లో తొలిసారిగా లోక్ సభలో అడుగుపెట్టారు. అప్పటి నుంచి 2014లో జరిగిన చివరి ఎన్నికల వరకు ఆయన

తరువాయి 2లో..

# కుల భోజనాలు వద్దు..

**జనసేన నాయకులందరికీ విన్నపం .. పరోక్షంగా చెప్పిన పవన్**



అమరావతి: ఓ కుల సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు జరిగితే అదే కులానికి చెందిన రాజకీయ నాయకులంతా అక్కడ వాలిపోతారు. అసలు కుల రాజకీయాల చర్చకు వన భోజనాలు వేదికలు అవుతున్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

కార్తీకమాసం వచ్చిందంటే తెలుగు రాష్ట్రాల్లో వనభోజనాల సందడి మొదలవుతుంది. కార్తీక మాసంలో వన భోజనాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఆహ్లాదకరంగా సాగే వనభోజనాలు మన సంప్రదాయాలను చాటిచెబుతాయి. బంధువులు, స్నేహితులతో కలిసి చెట్ల నీడలో భోజనం చేయడానికి పెద్దలు ఈ వనభోజనాలను ఏర్పాటు చేస్తారు. అయితే ఈ వనభోజనాలు రానురాను కుల భోజనాలుగా మారిపోయాయి. కుల సంఘాల పేరిట భారీ ఎత్తున వనభోజనాలను నిర్వహించడం సంప్రదాయంగా మారిపోయింది. దీనికి రాజకీయ పార్టీలు తోడవడంతో వనభోజనాలు కాస్త కుల భోజనాలుగా రూపాంతరం చెందే పరిస్థితి వచ్చేసింది.

ఓ కుల సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు జరిగితే అదే కులానికి చెందిన రాజకీయ నాయకులంతా అక్కడ వాలిపోతారు. అసలు కుల రాజకీయాల చర్చకు వన భోజనాలు వేదికలు అవుతున్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. అయితే ఈ మచ్చ తన పార్టీకి అంటుకోకుండా జనసేనాని పవన్ కళ్యాణ్ జాగ్రత్తపడుతున్నారు.

అందుకే వనభోజనాల సమయం వచ్చేయడంతో సున్నితంగా హెచ్చరికలు జారీ చేశారు. తెలుగు రాష్ట్రాల మహిళలకు కార్తీకమాసం శుభాకాంక్షలు తెలుపుతూనే తన పేరిట వనభోజనాలు ఏర్పాటుచేయొద్దని సూచించారు.

తరువాయి 2లో..

# ఘనంగా ముగిసిన భీమిలి ఉత్సవాలు



భీమునిపట్నం : భీమిలిలో గత రెండు రోజులు గా నిర్వహిస్తున్న భీమిలి ఉత్సవాలు ఘణంగా ముగిసాయి శ్రీ లక్ష్మి నరసింహ చరిత్ర మరియు భీమిలి చరిత్ర సి.డి లను మంత్రి ఆవిష్కరించారు .అనంతరం శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ ప్రధానార్చకులు రొంపిచర్ల.శింగరాచార్యులను సన్మానం చేశారు.ఉత్సవాలు పురస్కరించుకుని స్టేజ్ మీద కూచిపూడి కళా క్షేత్రం విశాఖ బాలకొండయ్య బృందం అభినయించిన పలు సంస్కృతికా కార్యక్రమాలు ప్రేక్షకులను కనువిందు చేసాయి .ఆనందపురం జిల్లా పరిషత్ పాటశాల లో చదువుతున్న అఖిలాండేశ్వరి కుండలను తలపై పెట్టుకొని చేసిన నృత్యం అబ్బురపరిచింది. మిమిక్రి అర్టిస్టు శంకర్ పలు హీరోల గొంతులను అనుకరించి చెప్పిన డైలాగ్లు అందరిని ఆకర్షించాయి. భీమిలి జోనల్ కార్యాలయం ఎదురుగా గోస్తనీ నది సాగర సంగమ ప్రదేశంలో నిర్వహించిన ఏటి తెప్పల పోటీలను మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి.అప్పల నరసింహ రాజు,గంటా ప్రతినిధి చిక్కాల విజయబాబులు జెండా ఊపి ప్రారంభించారు.

ఇందులో 17 తెప్పలు పాల్గున్నాయి. ఈ పోటీల్లో కాసరపు.చిన పైడిరాజు, కాసరపు పీ్రాజు,కొక్కిరి వీ్రాజులకు ప్రదమ, ద్వితీయ,తృతీయ బహుమతులు గెలుచుకున్నారు.తెరచాప తెప్పల పోటీలు రుషికొండ తీరం వద్ద ప్రారంభమై భీమిలి లైట్ హౌస్ వరకు సాగాయి.ఈ పోటీల్లో ప్రథమ స్థానం కొక్కిరి.అప్పన్న,ద్వితీయ స్థానం కొక్కిరి.ఎల్లమ్మ, తృతీయ స్థానం వాడమొదలు సూరిబాబులు గెలుపొందారు. సంప్రదాయ పడవల పోటీలు భీమిలి మండలం పెదనాగమయ్య పాలెం తీరం నుంచి బయలు దేరి లైట్ హౌస్ తీరం వరకు నిర్వహించారు ఈ పోటీల్లో ప్రథమ స్థానం దౌలపల్లి.రాము, ద్వితీయ స్థానం దౌలపల్లి.చిన్న, తృతీయ స్థానం కారి.హరిబాబులు గెలుపొందారు.అలాగే ఉత్సవాల లో బాగంగా భీమిలి నియోజక వర్గ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా భీమిలి కి చెందిన ఎగువపేట జట్టు విన్నర్స్ గా, రన్నర్స్ గా స్పార్ట్ టర్న్ జట్లు నిలిచాయి అలాగే నియోజక వర్గ స్థాయి విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్ధులకు నిర్వహించిన వివిద ఆటల పోటీలలో గెలుపొందిన వారి ముఖ్య అతిదిగా హాజరు అయిన మంత్రి గంటా శ్రీనివాసరావు విజేతలకు బహుమతి ప్రదానం చేశారు వారికి మంత్రి వర్యులు గంటా.శ్రీనివాసరావు బహుమతులు సర్టిఫికేట్ అందజేశారు. ఈ కార్యక్రమం లో విశాఖ దక్షిణ పడమర ఎంఎల్ఏలు వాసుపల్లి.గణేష్ కుమార్, పి.వి.జి.ఆర్.నాయుడు,జెడ్పీ చైర్ పర్సన్ లాలం భవాని బాస్కర్ ,ఎం.పి.పి.లు యరబాల.క్రిష్ణ వేణి అనీల్.ప్రసాద్, చెన్నా. వరలక్ష్మి, తెలుగుమహిళా అద్యక్షురాలు కురిమిన.లీలావతి,జిల్లా పసుగణాభివృద్ధి చైర్మెన్ గాడు.వెంకటప్పడు,భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ.నాగభూషణరావు, గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మణిశంకరనాయుడు, భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జ్ చిక్కాల.విజయబాబు,భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా.నూకరాజు, టూరిజం శాఖ ఆర్జేడీ రాదా క్రిష్ణమూర్తి, జిల్లా.అధికారిణి పూర్ణిమా,వుడా కార్యదర్శి శ్రీనివాస్, ఎం.డి.ఓ.కె.హరి ప్రసాద్, తహసీల్దార్ గంగాదరరావు,విస్తరణాదికారి కుమార్ జోనల్ కమిషనర్ పి.దుర్గా ప్రసాద్, నాయుకులు పి.యోగి,సంజీవ్, గిడుతూరి శ్రీనివాసరావు లు పాల్గొన్నారు

### దీక్షాదారులకు

# నిత్యాన్నదానం బహుదా ప్రశంసనీయం

### డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి



డాబాగార్డెన్స్ : అల్లిపురం వెంకటేశ్వర మెట్ట ప్రాంతంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ గౌరీపరమేశ్వరుల తీర్థ మహోత్సవం-2018 ఉత్సవాలు శ్రీశ్రీశ్రీ వేంకట గౌరి శంకర గ్రంధాలయం మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి విశాఖ దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి హాజరయ్యారు. ముందుగా గౌరీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ వారు ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులనుద్దేశించి డాక్టర్ పీవీఆర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు నెల రోజులపాటు నిర్వహించడం అభినందనీయమన్నారు. అలాగే అయ్యప్ప స్వాములు, వివిధ మండల దీక్షాదారులకు నిత్యాన్నదానాన్ని నిర్వహించడం బహుదా ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లే, ముస్లిం మైనారిటీస్ అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్, 28వ వార్డు అధ్యక్షుడు గ్రంధి గోపి, జిల్లా సెక్రెటరీ బొడ్డేటి ప్రసాద్, జిల్లా జాయింట్ సెక్రటరీ ముత్తాబత్తుల రమేష్, మహిళా ప్రెసిడెంట్ చిన్నమ్మలు, సిటీ సెక్రటరీ శ్రీహరిరెడ్డి, ఎస్సి సెల్ ప్రెసిడెంట్ దేవ ఈశ్వరరావు, బి. రాజు, పచ్చిరపల్లి రాము మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిర సేవలను

### ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలి



అక్కయ్యపాలెం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు సేవలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని 31వ వార్డు ప్రజలకు విశాఖ దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక 31వ వార్డు రైల్వే న్యూకాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని పలువురికి వైద్య సలహాలను సూచించారు. అనంతరం డాక్టర్ పీవీఆర్ మాట్లాడుతూ మానవుని జీవితంలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని, సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని పేర్కొన్నారు.

కంటికి సంబంధించిన ఏ చిన్న సమస్యనైనా తక్షణమే సంబంధిత వైద్య నిపుణులకు సూచించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాజకీయవేత్తగా, పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ స్వలాభం చూసుకోకుండా ప్రజలకు సేవచేయాలనే సంకల్పంతో ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లే, ముస్లిం మైనారిటీస్ అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్, వార్డు అధ్యక్షుడు షేక్ జుబే, మహిళాధ్యక్షురాలు నాగమణి, గౌరీశంకర్, అబ్దుల్, బి.బి. జాన్, అక్బర్, రవి, మరియు కంటి వైద్య నిపుణులు పాల్గొన్నారు.

# న్యుమోనియాపై కనీస అవగాహన తప్పనిసరి

విశాఖపట్నం : న్యుమోనియా వ్యాధి వల్ల చిన్నారులు మృత్యువాత పడుతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరికి కనీస అవగాహనలు తప్పనిసరి అని ఇండియన్ అకాడమీ ఆఫ్ పిడియాట్రిక్స్ ఐఏపీ విశాఖశాఖ అధ్యక్షుడు డాక్టర్ బి.రాజశేఖర్ తెలిపారు. అంతర్జాతీయ న్యుమోనియా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఒక ప్రముఖ హోటల్లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి రెండు నిమిషాలకు ఒక చిన్నారి మృత్యువాత పడడానికి న్యుమోనియా కారకరమౌతుందని నివేదికలు వెల్లడించాయని, అయితే ప్రేత్యకమైన నివారణచర్యలు ద్వారా చిన్నారుల ప్రాణాలు కాపాడుకోవచ్చనాు. శిశువ జన్మించిన మొదటి ఆరునెలలు తల్లిపాలతో పాటుగా సరైన పౌష్టికాహారం అందివ్వడం వల్ల ఈ వ్యాధిని అరికట్టగలమన్నారు. విలేకర్ల సమావేశంలో సంస్థ ఉపాధ్యక్షుడు డాక్టర్ రవికిరణ్రెడ్డి, కోశాధికారి రాజారమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అభయాంజనేయస్వామి 8వ వార్షికోత్సవం

### ముఖ్య అతిధిగా జనసేన నాయకులు సీతారాం



అనకాపల్లి : కశింకోట కస్పావీధిలో గల అభయాం జనేయ స్వామి 8 వ వార్సికోత్సవం సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నియోజకవర్గ నాయ కులు కొణతాల సీతారం హాజరై స్వామివారిని దర్సించు కున్నారు. అనంతరం సీతారం సొంత నిధులతో ఏర్పాటు చేసిన అన్నసమారాధనను ఆయన ప్రారం భించారు. ఈసందర్భంగా చుట్టు ప్రక్కల ప్రపంతాల వారు సుమారు 4000 మంది హాజరై స్వామివారిని దర్సించుకుని ప్రసాదాన్ని స్వీకరించి తరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో సీతారం మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజలకు సేవచేయడానికి పుట్టిన పార్టీ అని అన్నారు. జనసేన పార్టీ ప్రభుత్వం లేకపోయినా, నియోజక వర్గంలో పలు గ్రామాల్లో తాగునీరు సాగునీరుకి బోరు వేయించామని, ఇలాగ ఎన్నో సేవా కార్య క్రమాలు చేస్తున్నామని, తను గ్రామాల్లో పర్యటిస్తు న్నప్పుడు సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కారం చేయడమే దిశగా ప్రయత్నం చేస్తున్నామని అలాగే కరాటీ పోటీలకు ఇంటర్నేషనల్కు సెలక్ట్ అయిన ద్యానవేణీకి థాయ్లాండ్ వెళ్లేందుకు గాను 20వేల రూపాయుల ఆర్దిక సహాయం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామరాజు, తదితరులు పాల్గొన్నారు.



**మొదటి పేజీ తరువాయి**

## దేశ ప్రజలను కాంగ్రెస్సే విడదీస్తోంది

పెద్ద నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించారు. పెద్ద నోట్ల రద్దు కారణంగా నల్లధనం వివరాలు వెలుగులోకి వచ్చాయి. అక్రమంగా వ్యాపారాలు చేస్తున్న కంపెనీలను అధికారులు గుర్తించగలిగారు. గతంలో ఇళ్లలో అక్రమంగా భారీ స్థాయిలో నగదును దాచుకున్నారు. కానీ నోట్ల రద్దు తర్వాత ఆ నగదంతా బయటకు వచ్చింది. అదంతా మీ డబ్బు అని మోదీ తెలిపారు. ఒక్క భాజపా మాత్రమే ఛత్తీస్గఢ్ను నక్సల్ రహిత ప్రాంతంగా మార్చగలుగుతోందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు మావోయిస్టులకు మద్దతు ఇస్తున్నాయని, వాళ్లని విప్లవకారులుగా దుయ్యబట్టారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్గాంధీకి మోదీ చురకలు వేశారు. ఛత్తీస్గఢ్లో కాంగ్రెస్ ఇటీవల 36 పాయింట్లతో కూడిన మేనిఫెస్టోని విడుదల చేసింది. ఇందులో నామ్దార్ను సర్ అని 150సార్లు సంబోధించారు. దీన్ని బట్టే అర్థం అవుతోంది వాళ్లకు ఛత్తీస్గఢ్ కంటే అతనే(రాహుల్) ముఖ్యమనే విషయం అంటూ మోదీ చురకలు వేశారు.

## పేదల ఆర్థికాభివృద్ధికే ఆదరణ-2

విమర్శించారు. నరేంద్రమోదీ పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, స్వతంత్ర వ్యవస్థలను రాజకీయంగా వాడుకుంటున్నారని చంద్రబాబు ఆరోపించారు. ప్రశ్నించినవారిపై సీబిఐ, ఐటీ పేరుతో దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం చేసిన మోసాన్ని తెలియజేసేందుకే బీజేపీయేతర పక్షాలను కలుస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. నోట్ల రద్దుతో ఏం సాధించారో కేంద్ర పెద్దలు చెప్పాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. జీఎస్టీతో ధరలు మరింత పెరిగిపోయాయన్నారు.

## టీ-శాసనసభ ఎన్నికల నగారా మోగింది

స్వీకరణకు ఏర్పాట్లు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన వ్యయ పరిశీలకులు ఇప్పటికే జిల్లాలకు చేరుకున్నారు. తమకు అప్పగించిన నియోజకవర్గాల్లో వారు తమ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. డిసెంబర్ 7న ఎన్నికలు జరగనున్నాయి. ఫలితాలు 11న వెల్లడికానున్నాయి.

మావోయిస్టు ప్రభావిత 13 నియోజకవర్గాల్లో గంట ముందుగానే పోలింగ్ పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఆ నియోజకవర్గాల్లో ఉదయం ఏడు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగనుంది. మిగతా 106 నియోజకవర్గాల్లో యథావిధిగా ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది.

ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పర్యవేక్షణపైనా అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. సరిహద్దు జిల్లాలు, నియోజకవర్గాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఛత్తీస్గఢ్లో జరుగుతోన్న ఘటనల దృష్ట్యా మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అటు శాసనసభ నియోజకవర్గాలకు ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాల కేటాయింపు ప్రక్రియ నిన్నటి నుంచి ప్రారంభమైంది. గతంలోనే జిల్లాల్లో అన్ని యంత్రాలకు మొదటి దశ తనిఖీ ప్రక్రియను పూర్తి చేశారు.

## ప్రజాసంకల్పయాత్రలో జగన్కు భారీ భద్రత

మీదుగా వైఎస్ జగన్ పాదయాత్ర పాపయ్యవలసకు చేరుకుంది. మేలపు వలసలో కుమ్మరులతో మమేకమైన జననేత కుండల తయారీ చక్రం తిప్పారు. వారి సమస్యలు, కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓ దివ్యాంగుడు.. 3 వేల లంచం ఇవ్వలేదని, పింఛను మంజూరు చేయలేదన్నా.. అని వైఎస్ జగన్ దృష్టికి తీసుకొచ్చాడు. ఇక రాజన్న తనయుడితో కలిసి రైతులు, మహిళలు, విద్యార్థులు అడుగులో అడుగు వేశారు.

100మంది పోలీసులు, మూడంచెల భద్రత

వైయస్ జగన్ను కలిసేందుకు కేవలం మహిళలకు మాత్రమే అవకాశం కల్పించనున్నారు. మూడంచెల భద్రతలో భాగంగా ముందస్తు అనుమతిలేనిదే రోప్ పార్టీ వలయం దాటి లోపలకు ఎవరినీ అనుమతించరు. లోపలకు వచ్చే వారిని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తారు. గత నెలలో దాడి అనంతరం జగన్ పాదయాత్ర 17 రోజుల పాటు నిలిచిపోయింది. నాడు విజయనగరం జిల్లాలోని మేలపువలసలో పాదయాత్ర నిలిచింది. ఇప్పుడు అక్కడి నుంచి తన పాదయాత్రను ప్రారంభిస్తున్నారు.

ప్రజా సంకల్ప యాత్ర

జగన్ ఆదివారం సాయంత్రం విశాఖపట్నం విమానాశ్రయం చేరుకున్నారు. రోడ్డు మార్గాన మేలుపువలసకు చేరుకున్నారు. సోమవారం ఉదయం అక్కడి నుంచి తన 295వ రోజు పాదయాత్రను ప్రారంభించి మక్కువ క్రాస్, కాశీపట్నం క్రాస్, పాపయ్యవలస మీదుగా కొయ్యానపేట వరకు నడిచి, రాత్రికి విశ్రాంతి తీసుకున్నారు.

వైద్యుల సూచనలు..

కాగా, గత నెల 25వ తేదీన విశాఖపట్నం విమానాశ్రయంలో జగన్ పైన శ్రీనివాసరావు అనే క్యాంటీన్ ఉద్యోగి కత్తితో దాడి చేశాడు. దీంతో జగన్కు గాయమైంది. విశాఖలో ప్రాథమిక చికిత్స అనంతరం అతను నేరుగా హైదరాబాదుకు వచ్చి ఆసుపత్రిలో చేరారు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకున్నారు. ఇప్పుడు పాదయాత్ర ప్రారంభం నేపథ్యంలోను వైద్యులు జగన్కు పలు సూచనలు చేశారు.

ఎడమ చేతిని ఎవరూ తాకకుండా చూసుకోవాలి

ఆదివారం వైద్యులు ఆయన గాయాన్ని పరిశీలించారు. కీలక సూచనలు చేశారు. పాదయాత్ర సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఎడమ చేతిని ఎవరూ తాకకుండా చూసుకోవాలని, సాధ్యమైనంత వరకూ ఆ చేతిని పైకి లేపే ప్రయత్నం చేయవద్దని చెప్పారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లేకుంటే గాయం పూర్తిగా మానేందుకు సమయం పడుతుందన్నారు. ఈ మేరకు జగన్ యాత్రలో ఎడమవైపు ఎవరూ లేకుండా చూస్తామని వైసీపీ వర్గాలు వెల్లడించాయి.

## కుల భోజనాలు వద్దు..

కార్తీక మాసం వనభోజనాలు మీరు కావాలంటే వ్యకిగతంగా జరుపుకోండి. కానీ, నా పేరు మీద, జనసేన పార్టీ పేరు మీద జరపద్దని నా మనవి. ఆడపడుచులకు, అక్కాచెల్లెళ్లకు, తల్లులకు కార్తీకమాసం శుభాకాంక్షలు అని పవన్ కళ్యాణ్ ట్విట్టర్లో పేర్కొన్నారు. పవన్ ట్వీట్లో కుల ప్రస్తావన లేకపోయినా ఆయన మాటల్లో అంతరార్థం అదే. కుల సంఘాల పేరిట వనభోజనాలు పెట్టి అక్కడ తన ఫొటోలు, జనసేన జెండాలు ఏర్పాటు చేస్తారని ముందే ఊహించిన జనసేనాని ముందుగానే సూచనలు చేశారు. మరి ఆయన పిలుపును జనసైనికులు, ఆయన అభిమానులు ఏ మేరకు పాటిస్తారో చూద్దాం.

## ఓటమెరుగని అనంతకు నేడు తుది వీడ్కోలు

ఓటమనేది ఎరగకుండా విజయం సాధించారు. 2014ఎన్నికల్లో నందన్ నీలేకనిపై పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచారు. ఆరు సార్లు వరుసగా ఎంపీగా గెలిచిన ఆయన కర్ణాటకలో భారతీయ జనతా పార్టీకి నూతనోత్తేజాన్ని తీసుకువచ్చారు. 2004 నుంచి పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. 1998లో మధ్యంతర ఎన్నికలు జరిగినప్పుడు వాజ్పేయి కాబినెట్లో అనంత కుమార్కు పౌరవిమానయాన శాఖ మంత్రి పదవి దక్కింది. అప్పటి కేంద్రమంత్రి వర్గంలో ఆయనే అతి చిన్న వయస్కుడు కావడం గమనార్హం.

నేడు అనంత్కుమార్ అంత్యక్రియలు

అనంత్కుమార్ అంత్యక్రియలు మంగళవారం జరగనున్నాయి. ఆయన పార్థివదేహాన్ని బసవనగుడిలోని ఆయన నివాసానికి తీసుకొచ్చారు. మంగళవారం ఉదయం 8 గంటలకు ఆయన భౌతికకాయాన్ని మల్లేశ్వరంలోని భాజపా అధికారిక కార్యాలయం జగన్నాథ్ భవన్కు తీసుకురానున్నారు. అక్కడ పార్టీ నేతలు, కార్యకర్తలు ఆయనకు నివాళులర్పిస్తారు. ఆ తర్వాత అక్కడి నుంచి నేషనల్ కాలేజీలో ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు చామరాజపేట్లోని స్మశానవాటికలో అనంత్కుమార్ అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు భాజపా కర్ణాటక జనరల్ సెక్రటరీ ఎన్ రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

## గెలిచినా సంతృప్తి లేదు

### టీమిండియా తాత్కాలిక సారథి రోహిత్ శర్మ

న్యూఢిల్లీ: భారత్-వెస్టిండీస్ మధ్య జరిగిన మూడో టీ20లో విజయం సాధించి 3-0 తేడాతో టీమిండియా సిరీస్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ధావన్ (92; 62 బంతుల్లో 10స4, 2స6), రిషబ్ పంత్ (58; 38 బంతుల్లో 5స4, 3స6)ధాటికి విండీస్ తట్టుకోలేకపోయింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్లో టీమిండియా ఆరువికెట్ల తేడాతో విజయం సాధించింది. అయితే సిరీస్ చేజిక్కినప్పటికీ టీమిండియా సారథి రోహిత్ శర్మకు సంతృప్తి లేదట. మ్యాచ్కు ముందు టీమిండియా ఆటగాళ్లు వేసుకున్న పథకం అక్కడేమాత్రం పనిచేయలేదట. బౌలింగ్లో కాస్త మెరుగుపడాల్సిన అవసరం ఉందని రోహిత్ అభిప్రాయపడ్డాడు. మ్యాచ్ గెలిచిన అనంతరం రోహిత్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ మ్యాచ్ ప్రారంభం కావడానికి ముందు మేం ఎన్నో ప్రణాళికలు వేసుకున్నాం. విండీస్ మీద దయలేకుండా ఆడాలని నిర్ణయించుకున్నాం. కానీ బౌలింగ్లో టీమిండియా ఆటగాళ్లు కాస్త తడబడ్డారు. గెలిచినా కొంత అసంతృప్తిగానే అనిపిస్తోంది. మా ప్రణాళిక ఫలించలేదు.

విజయభాను
సంపాదకీయం

## రచ్చకెక్కిన వాదప్రతివాదనలు

ఆర్బీఐ స్వయంప్రతిపత్తిని హరించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్నదన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి, రిజర్వుబ్యాంకుకు మధ్య తలెత్తిన వివాదం ముదిరి రచ్చకెక్కడం అవాంఛనీయం. ప్రధాని మోదీకి, ఆ బ్యాంకు ఉన్నతాధికారులకు మధ్య చెలరేగిన వివాదాన్ని గమనించిన కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి, కాంగ్రెస్ నేత చిదంబరం రచ్చకెక్కకుండా, చర్చించుకోవలసిందిగా హితవు చెప్పవలసి వచ్చింది. ఆర్బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్‌పై ఒత్తిడి పెరుగుతున్నదని, ఆయన రాజీనామా చేసే ఆలోచనలో ఉన్నారని వార్తలు గుప్పుమంటున్న తరుణంలో ఆర్బీఐ డిప్యూటీ డైరెక్టర్ విరాల్ ఆచార్య కేంద్ర ప్రభుత్వానికి చేసిన హెచ్చరిక తీవ్రస్థాయిలో ఉన్నది. ప్రభుత్వాలు కేంద్రీయ బ్యాంకుల స్వతంత్రతను గౌరవించకపోతే, ఫైనాన్షియల్ మార్కెట్ల ప్రకోపానికి గురికావలిసి వస్తుందని, ఆర్థిక పరిస్థితి భగ్గుమంటుందని, నియంత్రణ సంస్థలను తొక్కిపెట్టినందుకు విచారించే రోజు వస్తుందని విరాల్ ఆచార్య ఇటీవల ఒక ప్రసంగంలో హెచ్చరించారు. ఆర్బీఐని బలహీనపరిస్తే దేశం అర్జెంటీనా మాదిరిగా మారుతుందని కూడా ఆందోళన వ్యక్తపరిచారు. ఈ హెచ్చరిక పట్ల కేంద్రం కూడా వెంటనే స్పందించింది. నియంత్రణ సంస్థలు (ఆర్బీఐ) సంప్రదాయ పోకడలు వదిలి సంబంధిత పక్షాలన్నిటినీ సంప్రదించాల్సి ఉంటుందని కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ వ్యాఖ్యానించారు. బ్యాంకుల మొండి బకాయిల బాధ్యతను ఆర్బీఐ మీదికి నెట్టి బదనాం చేసే ప్రయత్నం కూడా సాగుతున్నది. కానీ మన దేశంలో పబ్లిక్‌రంగ బ్యాంకులు రాజకీయ ఒత్తిళ్ళ మేర పనిచేస్తాయనేది తెలిసిం దే. ఏదో ఒక కారణం చూపి ఆర్బీఐని పూర్తి చెప్పుచేతల్లో పెట్టుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనే అభిప్రాయం ఇప్పటికే ఏర్పడ్డది.కేంద్ర ప్రభుత్వానికి, ఆర్బీఐకి మధ్య విభేదాలకు అనేక కారణాలు చెబుతున్నారు. ఆర్బీఐ దగ్గర ఉన్న భారీ నగదు నిలువలను ప్రభుత్వం తరలించుకోవాలని చూస్తున్నదనేది ప్రధాన ఆరోపణ. క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు వ్యవస్థ కుప్పకూలకుండా కాపాడటానికి ఆర్బీఐ దగ్గరి వ్యూహాత్మక నిలువలు పనికి వస్తాయి. అందువల్ల ఆర్బీఐ వీటిని వదులుకోదు. కానీ ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల సంవత్సరంలో తన ప్రాధాన్యాలకు అనుగుణంగా ఆర్బీఐ నిలువలను, ఎల్ఐసీ వంటి సం స్థల నగదును ఉపయోగించుకోవాలని ప్రయత్నిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అసాధారణంగా ఉంటున్నదనే విమర్శలు ఈ మధ్య బలంగా వినబడుతున్నాయి. ఉదాహరణకు గుజరాత్ స్టేట్ పెట్రోలియం కార్పొరేషన్ (జీఎస్‌పీసీ) వివాదాన్ని ఉదాహరణగా చెబుతున్నారు. రెండు వేల కోట్ల రూపాయల మేర బ్యాంకు బకాయిలు ఉన్న కంపెనీలు, 180 రోజుల్లో చెల్లింపులు జరుపనట్టయితే, దివాలా తీసినట్టుగా ప్రకటించాలని ఆర్బీ గత ఫిబ్రవరిలో సర్క్యులర్ జారీ చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వం స్వయంగా ఆర్బీఐ సర్క్యులర్‌ను వ్యతిరేకిస్తూ న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేయడం విమర్శలకు దారితీసింది. డెబ్బయి ఏండ్లలో కేంద్రం ఏనా డూ ఆర్బీఐకి వ్యతిరేకంగా కోర్టుకెక్కలేదు. జీఎస్‌పీసీ దివాలా తీసినట్టయితే తన ప్రతిష్ఠకు భం గం కలుగుతుందని భావించి, ప్రధాని మోదీ ఆర్బీఐ సర్క్యులర్‌ను వ్యతిరేకిస్తున్నారనే స్థాయిలో ఆరోపణలు వస్తున్నాయి. వడ్డీ రేటు విధానం, పేమెంట్ రెగ్యులేటరీ బోర్డును ఆర్బీఐ పరిధి నుంచి తప్పించాలని అనుకోవడం, మొండి బకాయిల ప్రక్షాళన మొదలైన పలు అంశాల్లో ప్రభుత్వానికి, ఆర్బీఐకి విభేదాలున్నాయి. ప్రధాని మోదీ వ్యవహారసరళి ఈ సందర్భంగా చర్చానీయాంశం అవుతున్నది. ఆయన అధికారానికి వచ్చినప్పటి నుంచి అంతర్జాతీయ ప్రఖ్యాతి ఉన్న ఆర్థికవేత్తలు ఎందుకు దూరం జరుగుతున్నారనే ప్రశ్న తలెత్తుతున్నది. నోబెల్ బహుమతి గ్రహీత అయిన అమర్త్యసేన్ నలంద విశ్వవిద్యాలయం చాన్స్‌లర్‌గా రెండవ పర్యాయం కొనసాగడానికి నిరాకరించారు. ప్రముఖ ఆర్థికవేత్త రఘురామ్ రాజన్ కూడా ఆర్బీఐ గవర్నర్‌గా రెండవ పర్యాయం కొనసాగడానికి ఇష్టపడలేదు. నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ అరవింద్ పనగారియా కూడా అర్థంతరంగా వెళ్లిపోయారు. ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణ్యం కూడా కొనసాగడానికి ఇష్టపడలేదు. ఇప్పు డు ఉర్జిత్ పటేల్‌కు అంపశయ్యపై పడుకున్నట్టుగా ఉన్నది. రిజర్వు బ్యాంక్ గవర్నర్ పూర్తి స్వతంత్రత కోరుకుంటున్నట్టుగా కొందరు చిత్రీకరిస్తున్నారు. ప్రధాని ఆర్థిక సలహా మండలి చైర్మన్ బిబేక్ దేబ్రాయ్ వ్యాఖ్యలు కూడా ఇదేవిధంగా ఉన్నాయి. ఆర్బీఐ పూర్తి స్వతంత్ర సంస్థ కాదు.

# విద్యార్థులు జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలి : నిపుణులు



ఆరిలోవ : సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విద్యార్థులు జీవన నైపుణ్యాల పెంపుకు కృషి చేయాలని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ కు చెందిన స్వతంత్ర నిర్దేశకులు జీ.వీ.కృష్ణ, అమర్ సిన్హా అన్నారు. సోమవారం నాడు ఆరిలోవలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ ను వారు సందర్శించి, శిక్షణ తీరును పరిశీలించి తెలుసుకున్నారు. దేశంలోనే అత్యుత్తమ శిక్షణా సంస్థలలో మొదటిదిగా కొనియాడుతూ, సకల సౌకర్యాలతో ప్రయోగశాలలు, పరికరాలు, ప్రమాణాలు నెలకొల్పి నిరుద్యోగుల ఉన్నతికి కృషి చేస్తున్న ఎస్డీఐ సేవలను సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత యువతదే అన్నారు. ఉద్యోగరథం ద్వారా నిరుద్యోగులకు, పరిశ్రమలకు వారధి కల్పించిన హిందుస్థాన్ పెట్రోలియం తమ సామాజిక సేవా నిధిని సద్వినియోగ పరుస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. విశాఖ కేంద్ర కారాగారాన్ని కూడా సందర్శించి, అక్కడి ఖైదీల కోసం ఎస్డీఐ అందిస్తున్న ప్లంబింగ్, వెల్డింగ్ శిక్షణను పరిశీలించారు. 15 లక్షల వ్యయంతో హెచ్పీసీఎల్ కొనుగోలు చేసిన వస్త్ర సంచుల తయారీ కుట్టు మెషిన్లను బహూకరించారు. కార్యక్రమంలో ముంబాయి ప్రతినిధులు సుబ్బా రావు, నగేష్ మరియు 300 మంది సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ వెలుగు (V.O.A)ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో YSRCP తరుపున సంఘీభావం తెలుపుతూ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న విశాఖ నగర YSRCPఅధ్యక్షులు మీ విజయప్రసాద్ మళ్ళ మాజీ మీూా విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త. దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి, తిప్పల నాగిరెడ్డి , తదితరులు

# సాగుదార్లకు పట్టాలు మంజూరు చేయాలని ధర్నా



రోలుగుంట : మండలంలో గల పోడు భూములు, అటవీ బంజరు, ప్రభుత్వ బంజరు సాగుదార్లకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రోలుగుంట సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం రోలుగుంట తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు శివలంక కొండలరావు, రైతు సంఘం నాయకులు గోలకొండ నూకినాయుడు మాట్లాడుతూ మండలంలో గల బిబి.పట్నం, గంగవరం, రత్నంపేట, పనసలపాడు, వైబి.పట్నం, లోసింగి, అడ్డసరం గ్రామాల్లో గిరిజనులు గిరిజనేతరులు సుమారు 40 సంవత్సరాల నుండి ఫారెస్టు పోడు భూములు సాగు చేసుకొని జీడి తోటలు పెంచుకొని జీవిస్తున్నారన్నారు. 2004 అటవీ హక్కుల చట్టం ప్రకారం పైన తెలిపిన వైబి.పట్నం, లోసింగి, అడ్డసారం గ్రామాల్లో వారికి సర్వే చేసి పట్టాలు ఇవ్వలేదన్నారు. ఆదివాసీ దినోత్సవం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అటవీ హక్కుల చట్టం ప్రకారం ఏజెన్సీ పాడేరు డివిజన్‌లో 11 మండలాల గిరిజనులు సాగు చేస్తున్న అటవీ భూములకు పట్టాలు ఇచ్చారన్నారు. అక్కడ గిరిజనులు ఇక్కడ గిరిజనుల బంధుత్వం ఉన్న వారే కావున ఫారెస్ట్ వారితో సంప్రదించి మైదాన ప్రాంత ఫారెస్టు భూములు సాగు చేస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్ పై హత్యాయత్నంపై కేంద్ర ప్రభుత్వ సంస్థలతో విచారణ చేయాలి

నాతవరం : గత నెల 25న విశాఖ ఎయిర్ పోర్టులో వైసిపి అధినేత వైయస్.జగన్మోహనరెడ్డిపై జరిగిన హత్యాయత్నానికి సంబంధించి విచారణను కేంద్ర ప్రభుత్వ సంస్థలతో చేయించాలని కోరుతూ నాతవరంలో సోమవారం నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకరగణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగన్‌పై జరిగిన దాడిని నీరుగారుస్తుందన్నారు. అసలు నిజం తెలియాలంటే కేంద్ర ప్రభుత్వ సంస్థలతో విచారణ చేపడితే అసలు విషయం తెలుస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, మండల పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు, నాయకులు పైల పోతురాజు, మండల వైసిపి పార్టీ బిసి సెల్ అధ్యక్షులు వరహాలబాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలరాజు అడుగుజాడల్లోనే మేమంతా

కొయ్యూరు : మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరిన నేపథ్యంలో తాము కూడా మాజీ మంత్రి అడుగుజాడల్లో నడుస్తామని మండల కాంగ్రెస్ అధ్యక్షులు అప్పన వెంకటరమణ, నేతలు మట్టపర్తి రాజుబాబు, అప్పన గజ్జయ్యదొర, మేడా కృష్ణ, దూపం శ్రీను, మేడా సత్యవతి తెలిపారు. బాలరాజు ఏ నిర్ణయం తీసుకున్నా తాము అందుకు కట్టుబడి పని చేస్తామన్నారు. అందులో భాగంగానేతాము కూడా కాంగ్రెస్‌కు రాజీనామాలు చేసి జనసేనలో చేరడానికి వెనుకాడబోమన్నారు. మండలంలోని మిగతా క్యాడర్‌ను కూడా ఇదే తాటిపైకి తేస్తున్నట్లు తెలిపారు.

# 17న నర్సీపట్నం మండల సమావేశం

నర్సీపట్నం : నర్సీపట్నం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 17న జరగనుందని ఎంపిడిఒ ఎన్.జయమాధవి తెలిపారు. సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు ఎంపిపి సుకల రమణమ్మ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో చేపట్టిన అభివృద్ధి, భవిష్యత్‌లో చేయనున్న పనులపై చర్చించడం జరుగుతుందని వివరించారు. ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ ప్రత్యేకాధికారులు, వివిధ శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఆమె కోరారు.

# అత్యాచారాన్ని నేరంగా పరిగణించే చట్టాలపై సుప్రీంకోర్టు సంచలన స్పందన



న్యూఢిల్లీ : అత్యాచారాన్ని నేరంగా పరిగణించే చట్టాలను సవరించాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. భారతీయ శిక్షా స్మృతిలోని సెక్షన్ 375లో మహిళలపై అత్యాచారాన్ని మాత్రమే ప్రస్తావించారని, పురుషులపైనా, నపుంసకులపైనా జరిగే అత్యా చారాల గురించి ప్రస్తావించలేదని పిటిషనర్ ఆరోపించారు. ఈ నిబంధనలను సవరించి, స్త్రీ, పురుష, నపుంస కులపై జరిగే అత్యా చారాలపై సమానంగా విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని పిటిషనర్ కోరారు. దీనిపై సుప్రీంకోర్టు స్పందిస్తూ ఈ విషయం పూర్తిగా పార్లమెంటు పరిధిలోనే ఉందని తెలిపింది. క్రిమినల్ జస్టిస్ సొసైటీ ఆఫ్ ఇండియా అనే ప్రభుత్వేతర సంస్థ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై విచారణ జరిపేందుకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ ధర్మాసనం తిరస్కరించింది.

మహిళపై పురుషుడు అత్యాచారం చేయడం నేరమని ఐపీసీ సెక్షన్ 375 చెప్తోంది. మహిళ ఇష్టం లేకుండా, ఆమె సమ్మతి లేకుండా, బలవంతంగా ఒత్తిడి చేసి, బెదిరించి, మభ్యపెట్టి, లేదా, మోసగించి, లేదా ఆమెను మత్తులో దించి లేదా మాయ చేసి, లేదా, మతిస్థిమితం లేనటువంటి స్థితిలో; ఏ సందర్భంలోనైనా ఆమె వయసు 16 సంవత్సరాలకు తక్కువ ఉన్నపుడు, ఆ మహిళతో లైంగిక సంభోగం జరపడం నేరమని ఈ సెక్షన్ వివరించింది.

ఐపీసీ సెక్షన్ 375 భారత రాజ్యాంగంలోని అధికరణలు 14, 15, 21లను ఉల్లంఘిస్తున్నట్లు ప్రకటించాలని పిటిషనర్ కోరారు. స్త్రీ, పురుష, నపుంసకులకు సమానం గా ఈ నిర్వచనం లేదని ఆరోపిం చారు. పురుషులపైనా, నపుంస కులపైనా జరిగే అత్యాచారాల విషయంలో మౌనాన్ని వీడవలసిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఈ సెక్షన్ మహిళలను మాత్రమే బాధితులుగా చెప్తోందని, పురుషులను దాడికి పాల్పడేవారిగా పేర్కొంటోందని వివరించారు. దీనిపై జస్టిస్ రంజన్ గొగోయ్ మాట్లాడుతూ ఈ దశలో తాము జోక్యం చేసుకోబోమని స్పష్టం చేశారు. దీనిపై పార్లమెంటు ఓ నిర్ణయం తీసుకోవాలన్నారు.

# నాకూ ఒక గోవును ఇవ్వండి : ఓవైసీ



హైదరాబాద్ : బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తనకు కూడా ఓ గోవును ఇవ్వాలని ఎమ్ఐఎమ్ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా లక్ష గోవులను పంచుతామని ఆపార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ ఎన్‌బీఎస్‌ఎస్ ప్రసాద్ ఇటీవల ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. సోమవారం ఓ సమావేశంలో ఓవైసీ దీనిపై స్పందిస్తూ.. బీజేపీ ప్రకటించిన విధంగా తనకు కూడా ఓ గోవును ఇవ్వగలరా అని ఆయన ప్రశ్నించారు. వారు నాకు గోవును ఇస్తే దానిని పవిత్రంగా చూసుకుంటాను. వాళ్లు నాకు ఇవ్వగలరా? అని ఓవైసీ ప్రశ్నించారు.కాగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గో మంత్రిత్వ శాఖలను ఏర్పాటు చేస్తామని ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. రాజస్తాన్‌లో వసుంధర రాజే గోవుల రక్షణకు ఏటా వందలకోట్లు కేటాయించి ప్రత్యేక రక్షణలు కూడా తీసుకుంటున్నారు.

# ఒట్టేసి చెబుతున్నాం.. జగనన్నను గెలిపిస్తాం



- దక్షిణంలో వినూత్న రీతిలో రావాలి జగన్.. కావాలి జగన్..
- మహిళా శక్తే వైఎస్ఆర్ సీపీకి అండదండ..
- నవరత్నాలతోనే నవయుగానికి నాంది

ఓల్డ్ టౌన్ : మహిళలమంతా ఏకతాటిపై నడుస్తాం.. ఒట్టేసి చెబుతున్నాం.. జగనన్నను గెలిపించి రాజన్న రాజ్యం తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని దక్షిణ నియోజకవర్గంలో ఉన్న ప్రతీ మహిళా ముక్తకంఠంతో ఎలుగెత్తి ప్రతిజ్ఞ చేశారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం 24వ వార్డులో బూత్ నెం.లు 127, 128, 129, 130, 131 గల ఏరియాలలో ఘోషా ఆసుపత్రి జంక్షన్, బుక్కా వారి వీధి, పంజా జంక్షన్, దర్గా జంక్షన్ తదితర వీధులలో జగనన్నకు తోడుగా రావాలి జగన్.. కావాలి జగన్.. గడప గడపకూ నవరత్నాలు కార్యక్రమం స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో వినూత్న రీతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీధులలో గడప గడపకూ వెళ్లి జగనన్న నవరత్నాలపై చిన్న పిల్లల నుండి పండు ముదుసలి వరకూ ఎవరెవరికి ఈ నవరత్నాల సంక్షేమ పథకాలు ఏఏ విధంగా ఉపయోగపడతాయో వారికర్థమయ్యే రీతిలో విపులంగా వివరించారు.

జగనన్నకు తోడుగా ఉంటామని ప్రతీ ఒక్క మహిళతో ఒట్టు వేయించుకుని కార్యక్రమాన్ని ముందుకు కొనసాగించారు. మహిళలు అదే స్ఫూర్తితో మేమంతా జగనన్న వెంటే అంటూ జై జగన్.. జై వైఎస్ఆర్.. అంటూ నినాదాలతో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.వి. రమణమూర్తి మాట్లాడుతూ మహిళా పక్షపాతిగా పేరుగాంచిన దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో మహిళా సంక్షేమం కోసం ఎన్నో రకాల పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. రాజన్న హయాంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించారని అన్నారు. నేటి పాలకుల రాక్షస రాజ్యంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, ఎక్కడ చూసినా మహిళలపై దాడులు, హత్యాచారాలు మితిమీరిపోతున్నాయని విచారం వ్యక్తం చేశారు. మళ్లీ మహిళలకు సముచిత స్థానం కల్పించాలన్నా, రాజన్న రాజ్య స్థాపన కోసం మొక్కవోని దీక్షతో ప్రజలకు చేరువలో ఉన్న జగనన్నను ముఖ్యమంత్రిని చేయవలసిన బాధ్యత మహిళలదేనని ఆయన పిలుపునిచ్చారు. 24వ వార్డు ప్రాంత ప్రజలంతా దుర్గంధపూరితమైన వాతావరణంలో జీవనం సాగిస్తుండడం ఎంతైనా విచారకరమని అన్నారు. ఈ వీధులలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని చోట్ల వీధిలైట్లు వెలగక, మరికొన్ని చోట్ల మురుగునీరు పారుదల సౌకర్యం లేక వీధులు కంపుకొడుతున్నాయని, వీటి ద్వారా దోమలు వృద్ధిచెంది పలు మలేరియా, డెంగ్యూలాంటి విషజ్వరాల బారిన ప్రజలు పడి రోగాలపాలవుతున్నారని అన్నారు.

ప్రజావసరాలు తీర్చలేని ప్రభుత్వాలు ఉంటే ఎంత? లేకుంటే ఎంత? అని ప్రభుత్వ తీరుపై ఆయన ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లె, నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్‌తోపాటు వార్డు నాయకులు సన్యాసిరావు, పోతోజు నాని (రామకృష్ణ), శేషారత్నం, జి. రవి, సనపల రవీంద్ర భరత్, మారోజు శ్రీనివాస్, వల్లి శ్రీను, సింగ్, రాజు, సారిపల్లి అరుణ, కోసూరి సురేష్, పోతురాజు, మురళి మరియు వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రత్నగిరికి పోటెత్తిన జనసంద్రం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి సన్నిధిలో కార్తీకమాసము మొదటి సోమవారం కావడంతో భక్తులు రత్నగిరికి తండోపతండాలుగా తరలివచ్చారు. మొదటి కార్తీక సోమవారం కావడంతో భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి,రావిచెట్టు వద్ద దీపాలు వెలిగించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఈవో ఎమ్.జితేంద్ర తగిన ఏర్పాట్లు చేసారు.

స్వామివారి వ్రతాలు తెల్లవారుఝాము నుండే మొదలైనవి. అలాగే స్వామివారి దర్శనమునకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక క్యులైన్లను ఏర్పాటు చేసారు

# కనకదుర్గ ఆలయంలో మూల నక్షత్ర పూజలు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వేర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో మూల నక్షత్రం సందర్భంగా తొలిపావంచాల వద్ద వేంచేసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా విఘ్నేశ్వర పూజ చేసి శ్రీ సూక్త విధానంగా అమ్మవారికి షోడశోపచారాలతో పూజ చేసి అనంతరం ఆలయ అర్చకులు, పురోహితులు చెళ్ళపిళ్ళ. కామేశ్వరరావు, చెళ్ళపిళ్ళ. ప్రసాద్ నాగాభట్ల.జగన్నాధం తదితరుల ఆధ్వర్యంలో శ్రీసూక్త పారాయణ చేస్తూ సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మంగళ కరమైన హారతి సమర్పించి ప్రసాదాన్ని నివేదన చేసి మంత్ర పుష్పాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాన్ని వీక్షించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.



*భీముని పట్టణము భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా విశాఖ నగర కార్యదర్శిగా భీమిలి మండలం మంగమారిపేటకి చెందిన పరిమళను నియమించారు. మహిళా మోర్చా సిటీ ప్రెసిడెంట్ వి. లలిత ఆమెకుకు సోమవారం ఉత్తర్వులు అందించారు. విశాఖ, భీమిలి ప్రాంతాల్లో పార్టీని బలోపేతం చేస్తానని పరిమళ తెలిపారు. ఎంపీ హరిబాబు, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, ఎమ్మెల్సీ మాధవ్‌కి, మాజీ ఎంపీ పురంధేశ్వరికి, మండల బీజేపీ అధ్యక్షుడు వాసుపల్లి బొడియ్యకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.*

# టి.డి.పి. విశాఖ ఉత్తర నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం



విశాఖపట్నం: విశాఖ ఉత్తర నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం సోమవారం విశాఖ అర్బన్ జిల్లా అధ్యక్షులు వాసుపల్లి గణేష్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు 2016-2018 ఉత్తర నియోజకవర్గం జిల్లాలో 2వ స్థానంలో నిలవడానికి మీరు చేసిన కృషి అభినందనీయమని ప్రశంసించారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లకు జిల్లా నాయకులను సభ్యత్వ నమోదు కొరకు ఆయా వార్డులకు ఇన్‌ఛార్జిలుగా నియమించారు. ఈ కమిటీ ప్రతీ సోమవారం సమావేశం ఏర్పాటుచేసుకోవాలని రిపోర్టు జిల్లా పార్టీ కార్యాలయానికి అందించాలని ఆదేశించారు. డివిజన్‌లలో సభ్యత్వాలు చురుకుగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని ఆయాన కోరారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు గూర్తి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషిచేయాలని అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎండి నజీర్, దువ్వారపు రామారావు, పైలా ముత్యాల నాయుడు, ఇమ్మంది రమణ, లోడగల కృష్ణ, ఈతలపాక సుజాత, అకిరెడ్డి జగదీష్, బత్తుల సంజీ నాయుడు, గుంప ధర్మారావు, బొడ్డేటి మోహన్ విప్పర్ల రాఘవమ్మ, వాసుపల్లి రాజు, కొట్ర కన్నారావు, మూలా అప్పారావు, జాకీరుద్దీన్, కలిశెట్టి అప్పన్న, పూనా వేణుగోపాల్, గొర్లె అప్పారావు, గొర్లె నాగమణి, గండి దేముడమ్మ మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేశారు.

# కచ్చితంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తాం

## వైఎస్‌ఆర్ ఆర్టీసీ మంజ్దూర్ యూనియన్

విశాఖపట్నం: మద్దిలపాలెంలో ఉన్న వైసీపీ పార్టీ కార్యాలయంలో వైఎస్‌ఆర్ ఆర్టీసీ మంజ్దూర్ యూనియన్ జిల్లా కమిటీ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ఎం. నాయుడు అధ్యక్షత నిర్విహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర యూనియన్ గౌరవ అధ్యక్షుడు కమలాపురం శాసనసభ్యుడు రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ టిడిపిని గద్దె దింపకపోతే భవిష్యత్తులో ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్య చేసుకునే రోజులు వస్తాయన్నారు. ప్రపంచంలో లేని ఎంవీ టాక్స్‌ను విధించి రాయితీలను ఒక రూపాయి కూడా ఆర్టీసీకి చెల్లించకుండా ఆర్టీసి అప్పులకు చంద్రబాబు ప్రధాన కారకుడు అన్నారు. ప్రైవేట్ బస్సులను ప్రోత్సాహించడం, రిక్రూట్మెంట్ ఆపి పనిభారం పెంచి, మెడికల్ రిటైర్మెంట్, విఆర్‌ఎస్‌సి చేస్తు సంస్థ ఉనికి ప్రమాదకరంగా మారేలా చంద్రబాబు చర్యలు ఉన్నాయన్నారు. కార్మిక సోదరులు, నాయకులు ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు రాజారెడ్డి, నగర అధ్యక్షుడు మళ్ల ఎవిజయప్రసాద్, వైసిపినాయకులు వంశీకృష్ణ శ్రీనివాస్, తైనాల విజయకుమార్, తిప్పల నాగిరెడ్డి, పివి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం నియోజకవర్గంలో నవరత్నాలపై ఇంటింటి ప్రచారం

చోడవరం: సోమవారం నియోజకవర్గంలో వై ఎస్ ఆర్ పార్టీసమన్వయకర్త కరణం ధర్మశ్రీ రావాలి జగన్ కావలిజగన్ అంటూ నవరత్నాల గురించి ఇంటింటి కార్యక్రమంలో పాల్గొన్ని నరత్నాల విశిష్టతను గడపగడపకు తెలియజేసారు. వై ఎస్ ఆర్ రైతుభరోసా ప్రతి విశిష్టతను ప్రతి రైతుకుటుంబానికి యాభై వేలు ఇస్తామంటూ వై ఎస్ ఆర్ ఆశారా క్రింద డ్వాక్రా రుణాలు నేరుగా మీ చేతులకే ఇస్తామంటూ మరియు బీసీ ఎస్ సి మైనారిటీలకు రెండొవ సంవత్సరం నుండి నాలుగు విడతలుగా డబ్బై ఐదు వేలు ఇస్తామన్నారు పింఛన్లాపెంపు గురించి అమ్మబడి పేదలందరికీ పక్కా ఇళ్లు ఆరోగ్యశ్రీ జలయజ్ఞం గురించి ఫీజు రియంబర్స్ మెంట్ మద్యపానం నిషేధం గురించి మాట్లాడారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం గ్రామంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు ఉదయం నుండే ఎవరికివారు కుటుంబ సభ్యులతో పోలాల్లోని పుట్టల వద్దకు తరలివెళ్లి పుట్టలవద్ద నాగదేవతకు పూజలు చేసారు. పుట్టకు పసుపు చల్లి కుంకుమతో బొట్లు పెట్టి అనంతరం పుట్టలో సాంప్రదాయ పద్ధతిలో ఆవుపాలు, గుడ్లు, నువ్వులతో చేసిన చిమ్మిడి, చలివిడి, వడపప్పులను పుట్టలో వేసి నాగేంద్రుని నైవేద్యముగా సమర్పించారు. అనంతరం పిల్లా పాపలతో ఆనందముగా బాణాసంచాలను కాల్చి సంతోషముగా గడిపారు. కొంతమంది పుట్టవద్దే సహపంక్తి భోజనాలు చేసి సాయంత్రం వరకు ఉల్లాసముగా గడిపారు.

# పాఠశాల మైక్ సెట్ అందజేత



నాతవరం : డి. ఎర్రవరం గ్రామానికి చెందిన ఆర్టీసీ రిటైర్డ్ కండక్టర్ పిపి. రాజు తన సొంత గ్రామానికి సేవ చేయాలని ఉద్దేశంతో డి.ఎర్రవరం హైస్కూల్‌కి రూ.11,500 విలువ చేసే మైక్ సెట్‌ను సోమవారం అందజేశారు. అదే విధంగా గ్రామలోని రామాలయంకు రూ.25000ల విలువ చేసే భజనసెట్లను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తాను చదివిన పాఠశాలకు, గ్రామానికి సేవ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ లాలం వెంకటరమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరీషా, రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ రామకృష్ణ, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్‌కె.రజాక్ పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం అజాద్ జయంతి



భీమునిపట్నం : స్థానిక పండిట్ నెహ్రూ పాఠశాలలలో ఆదర్శ హిందీ ప్రేమీమండలి ఆద్వర్యంలో మౌలానా అబ్దుల్ కాలం అజాద్ జయంతి ఘనంగా నిర్వహించారు. ప్రేమీ మండలి అద్యక్షులు కె.ఎస్.ఆర్ కృష్ణారావు మౌలానా చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసారు.

# వలస పక్షులను తరిమి కొడదాం

## జనసేన నాయకులు సీతారాం



కశింకోట : అనకాపల్లి నియోజకవర్గాన్ని దోచుకు తినడానికి కాసుకుని కూర్చున్న వలస పక్షులను ఈసారి ఎన్నికల్లో తరిమి కట్టాలని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణ తాల సీతారాం పిలుపునిచ్చారు. కశింకోట మండలం తేగాడ గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ స్థాని కులు అయితే ఓడినా గెలిచినా ఇక్కడే ఉంటారని, అదే వలస నాయకులు అయితే అంది నంత దోచుకుని మకాం మార్చేస్తారన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తనకు వీలైనం తలో తక్షణమే సాయం అందిం చేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. పవన్ కళ్యాణ్ పాపులారిటీ ఉపయోగించుకుని గద్దె నెక్కిన ప్రభుత్వ పెద్దలు ప్రజ లను మోసం చేస్తున్న సంద ర్భంలో ఆ ఆవేదనలో నుంచి పుట్టిన పార్టీ జనసేన అని చెప్పారు. ప్రతి కార్యకర్త తాను మారుతూ తోటి సమాజాన్ని మార్చేందుకు క ృషి చేయాలని కోరారు. ఆకలి విలువ, పేదరికం కష్టాలు తెలుసు గనుకనే అధికారం లేక పోయినా తమ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగంగా సొంత నిధులతో అభివ ృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం తేగాడ గ్రామ ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాండ్రేగుల సునీల్, గల్లా వినోద్, దాడి పరదేశినాయుడు, పాము పైడిరాజు, దాడి బుజ్జి, జ్యోతుల గణేష్, నిమ్మదల సురేష్ రంగా, తేగాడ జనసేన నాయకులు పండూరి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అనంత్ కుమార్ అకాల మరణానికి నివాళులు అర్పించిన, బి.జె.పి. విశాఖ నగర నాయకులు



విశాఖపట్నం : సోమవారం యూనియన్ మంత్రి అనంత్ కుమార్ అకాల మరణానికి, భారతీయ జనతా పార్టీ విశాఖ నగర నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు హరి బాబు, శాసనసభ సభ్యులు విష్ణు కుమార్ రాజు , మాజీ రాష్ట్ర అధ్యక్షులు చలపతి రావు, నగర అధ్యక్షులు నాగేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరి బాబు మాట్లాడుతూ అనంత్ కుమార్ అకాల మరణం భారతీయ జనతా పార్టీకి తీరని లోటు అని అన్నారు. విశాఖపట్నం నుండి ఇతర ప్రదేశాలకు వెళ్ళడానికి ప్రత్యేక విమానాలను ఏవియేషన్ మంత్రిగా ఉన్నపుడు ఏర్పాటు చేసారు అని గుర్తు చేసారు. భారతీయ జనతా పార్టీ లో చిన్న వయసులో అటల్ బిహారి వాజపేయి ప్రధాన మంత్రిగా ఉన్న కాబినెట్ లో విమానాయాసక మంత్రిగా పని చేసారు అని తెలియచేసారు. అనంత్ కుమార్ అకాల మరణం భారతీయ జనతా పార్టీ కి తీరని లోటు అని అన్నారు. ఈ సందర్భంగా విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ ఏబీవీపీలో జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. భారతీయ జనతా పార్టీ యువమోర్చా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవులు చేపట్టి, 1996లో తొలిసారిగా ఎన్నికల్లో గెలిచాక, వెనుదిరిగి చూసుకోలేదు. దక్షిణ బెంగళూరు నుంచి ఆరోసారి ఎంపీగా గెలిచారు అని గుర్తుచేశారు. ఇప్పటి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాబినెట్ లో రసాయనిక, ఎరువుల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు అని తెలియచేసారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ అనంత్ కుమార్ అకాలమరణం చాల బాధాకరంఅని తెలియచేసారు. వారు భారతీయ జనతా పార్టీకు చేసిన సేవ చిరసమరణీయం అని అన్నారు. బెంగళూరు సౌత్ నియోజకవర్గం నుండి పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికయ్యారు అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య దర్శి కాశీరాజు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులుప్రకాష్, విజయానంద రెడ్డి , రాజా బహదూర్ , నగర ప్రధాన కార్యదర్శి అప్పలకొండ యాదవ్, ఎం రవీంద్ర రెడ్డి , కేశవ కాంత్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జివిఎంసి గ్రీవెన్సుకు 117 ఫిర్యాదులు



విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 117 ఫిర్యాదులు అందాయి. జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 117 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 23 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్‌కు సంబంధించి 7, నాలుగవ జోన్‌కు సంబంధించి 6, ఐదవ జోన్‌కు సంబంధించి 67, ఆరవ జోన్‌కు సంబంధించి 10, అనకాపల్లి జోన్‌కు సంబంధించి రెండు, భీమిలి జోన్‌కు సంబంధించి రెండు ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 19 ప్రజారోగ్య విభాగానికి సంబంధించి 7, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 47, యుసిడి విభాగానికి సంబంధించి 7, హార్టికల్చర్ విభాగానికి సంబంధించి మూడు, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 16, ఇతరులకు సంబంధించి 18 పిర్యాదులు అందాయి.

# డయల్ యువర్ కమిషనర్‌కు 10 ఫిర్యాదులు



విశాఖపట్నం: జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800- 4250-0009) కార్యక్రమానికి 10 ఫిర్యాదులు అందాయి. డిపిఓ బి.వి.రమణ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి రెండు, రెండవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఐదవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఆరవజోన్‌కు సంబంధించి ఐదు ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడు రోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# జగన్‌పై దాడి ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేయాలి

## - వైకాపా నాయకులు డిమాండ్



మాకవరపాలెం ; వైకాపా అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైయస్‌జగన్‌మోహన్‌రెడ్డిపై విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో జరిగిన దాడిపై కేంద్ర ధర్యాప్తుతో విచారణ చేయించాలని ఆ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకర్ గణేష్ డిమాండ్ చేశారు. మాకవరపాలెం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం వైకాపా నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ప్రతిపక్ష నేతకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. దీనిపై స్థానిక పోలీసులతో కాకుండా కేంద్ర ధర్యాప్తు సంస్థలతో విచారణ చేపడితే పూర్తి స్థాయిలో నిజాలు బయటకు వస్తాయన్నారు. ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో భాద్యత వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతున్న జగన్‌ను విమర్శిస్తే చూస్తూ ఊరుకొనేదిలేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయకర్త రుత్తల సత్యన్నారాయణ. నాయకులు రుత్తల సర్వేశ్వరరావు, వర్రి పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## ‘సైలెన్స్’గా అమెరికాకు



సౌత్ స్టార్ హీరోయిన్ అనుష్క సెలెక్టెడ్‌గా సినిమాలు చేసుకుంటూ ముందుకు వెళుతోంది. ‘భాగమతి’ తర్వాత లాంగ్ గ్యాప్ తీసుకున్న స్వీటీ త్వరలో ‘సైలెన్స్’ అనే సినిమా ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్రంలో మాధవన్ లీడ్ రోల్ చేస్తున్నారు. క్రేజీ హీరోతో అనుష్క రొమాన్స్.. అప్పట్లోనే హాట్ హాట్‌గా, 12 ఏళ్ల తరువాత మళ్ళీ! తాజాగా ఈ చిత్రానికి సంబంధించి పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. థ్రిల్లర్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ మొత్తం అమెరికాలోనే జరుపనున్నారట. హాలీవుడ్ యాక్టర్లు ఎక్కువ మంది నటించబోయే తెలుగు సినిమా కూడా ఇదే అని అంటున్నారు. సినిమాలో ఎక్కువగా హాలివుడ్ షేట్స్ ఉండటం, స్క్రిప్టు డిమాండ్ మేరకు ముఖ్యమైన పాత్రలకు హాలీవుడ్ నటులను ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. బరువు తగ్గిన అనుష్క బరువు తగ్గడంలో భాగంగా అనుష్క నేచురోపతి ట్రీట్మెంట్ కోసం ఆస్ట్రేలియా వెళ్లిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఆమె తన తర్వాతి సినిమా షూటింగులో పాల్గొనబోతున్నారు. తెలుగు, తమిళ ద్విబాషా చిత్రంగా రూపొందుతున్న ఈ మూవీని హేమంత్ మధుకర్ డైరెక్ట్ చేయనున్నారు. కోన వెంకట్, గోపీ ‘సైలెంట్’ చిత్రానికి కోన వెంకట్, గోపీ మోహన్ రచయితలుగా పని చేశారు. దాదాపు రెండు సంవత్సరాలు ఈ సినిమా స్క్రిప్టు మీద వర్కౌట్ చేశారట. సినిమా మొత్తం యూఎస్ఏలో చిత్రీకరణ జరుగుతుందని, పలువురు హాలీవుడ్ యాక్టర్లను ఇందులో తీసుకుంటున్నట్లు తెలిపారు. షూటింగ్ ఎప్పుడంటే..? 2019 జనవరిలో ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ మొదలు కానుంది. ప్రస్తుతం అనుష్క తన పాత్రకు సంబంధించిన ప్రిపరేషన్లో ఉన్నట్లు సమాచారం. గతంలో అనుష్క-మాధవన్ కలసి సుందర్ సి దర్శకత్వంలో ‘రెండు’ అనే చిత్రంలో నటించారు. దాదాపు 12 ఏళ్ల గ్యాప్ తర్వాత ఇద్దరూ కలిసి నటిస్తున్నారు.

## నాకు పెళ్లవలేదు!



స్టార్‌డమ్, సెలబ్రిటీ హోదాలపై నాకు నమ్మకం లేదు. నేనొక సాధారణ నటిని. నాకు నచ్చినట్లుగా జీవించడమే ఇష్టం అని చెప్పింది ఇలియానా. ఒకప్పుడు తెలుగు చిత్రసీమలో అగ్ర కథానాయికగా పేరుతెచుకున్న ఈ గోవా సోయగం దాదాపు ఆరేళ్లుగా టాలీవుడ్‌కు దూరంగా ఉంది. అమర్ అక్బర్ ఆంటోని చిత్రం ద్వారా తెలుగులో పునరాగమనం చేస్తున్నది. ఈ నెల 16న ఈ చిత్రం విడుదలకానుంది. ఈ సందర్భంగా ఆదివారం ఇలియానా పాత్రికేయులతో పంచుకున్న ముచ్చట్లివి..తాము ఎదుర్కొన్న వేధింపులను గురించి చెప్పడానికి చాలా ధైర్యం కావాలి. తమకు జరిగిన అన్యాయాల్ని చెప్పినప్పుడు తప్పు చేసిన వారు పశ్చాత్తపపడే ఆస్కారం ఉంటుంది. ఈ వేధింపులు ఆగిపోవాలి. నేనెప్పుడూ పరిశ్రమలో వేధింపులను ఎదుర్కొలేదు.

**తెలుగులో పునరాగమనం కోసం అమర్ అక్బర్ ఆంటోనీ సినిమాను ఎంచుకోవడానికి కారణమేమిటి? ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

-కథలోని వైవిధ్యత నచ్చి ఈ సినిమాను అంగీకరించాను. ఇందులో అభినయానికి ప్రాధాన్యమున్న పాత్ర చేశాను. భిన్న పార్శ్వాలతో నా పాత్ర సాగుతుంది. అమర్ అక్బర్ ఆంటోనీలతో నా పాత్రకున్న సంబంధం ఏమిటన్నది ఆసక్తిని పంచుతుంది.

తెలుగులో అగ్ర నటిగా ఉన్న సమయంలో బాలీవుడ్‌కు వెళ్లిపోయారెందుకని?

-జులాయి సినిమాలో నటిస్తున్నప్పుడు బాలీవుడ్ చిత్రం బర్ఫీలో అవకాశం వచ్చింది. ఆ సినిమా చేయాలా వద్దా అన్న సంశయంలో త్రివిక్రమ్‌ను సలహా అడిగాను. కథ బాగుంది కాబట్టి సినిమా చేయమని చెప్పారాయన. ఆ సినిమా తర్వాత కథాబలమున్న మంచి చిత్రాల్లో అవకాశం రావడంతో బాలీవుడ్ సినిమాలు చేశాను. దాంతో హిందీకే ప్రాధాన్యతనిస్తున్నానని, తెలుగులో సినిమాలు చేయడానికి ఆసక్తిని చూపడం లేదనే ఊహగానాలు వెలువడ్డాయి. దాంతో ఆరేళ్ల పాటు తెలుగు సినిమాలకు దూరమవ్వాల్సివచ్చింది. ఆ పుకార్లు ఎలా వచ్చాయో అర్థం కాలేదు.

**ఈ ఆరేళ్లలో తెలుగు కథలు ఏమైనా విన్నారా?**

-కొన్ని కథలు విన్నాను. నా పాత్రలు నచ్చక వాటిని తిరస్కరించాను.

**తొలినాళ్లతో పోలిస్తే కథల ఎంపికలో మీ ప్రాధమ్యాల్లో ఎలాంటి మార్పులు వచ్చాయి.?**

-ఇరవై ఏళ్ల వయసులో నా కెరీర్ ప్రారంభమైంది. ప్రస్తుతం నా వయసు 32. కెరీర్ తొలినాళ్లలో వచ్చిన సినిమాలన్నీ చేసుకుంటూ వెళ్లిపోయాను. పెరుగుతున్న వయసుతో పాటే మన ఆలోచన విధానంలో పరిణితి వస్తుంది. ప్రస్తుతం వృత్తిపట్ల గౌరవం పెరిగింది. మంచి పాత్రలు చేయాలనే తపన మరింత ఎక్కువైంది.

**బాలీవుడ్ కెరీర్ విషయంలో సంతృప్తిగా ఉన్నారా?**

-కెరీర్ విషయంలో నేను కొన్ని తప్పులు చేశాను. వాటి నుంచి పాఠాలు నేర్చుకున్నాను. కొన్ని సినిమాలు అంగీకరించేటప్పుడు ఫలితం ఎలా ఉంటుందో ముందుగా ఊహించలేం. తెలుగులో పోకిరి విషయంలో అదే జరిగింది. తొలుత ఆ సినిమా చేయకూడదని అనుకున్నాను. మహేష్‌బాబు సోదరి మంజుల నా కెరీర్‌కు మంచి సినిమా అవుతుందని సూచించడంతో అంగీకరించాను. నా మనసు మాత్రం వేరే సినిమా చేయమని చెప్పింది. అన్యమస్కంగానే ఆ సినిమా చేశాను. కానీ అంతిమంగా నా కెరీర్‌లోనే పెద్ద విజయంగా నిలిచింది. అలా మనం తీసుకున్న కొన్ని నిర్ణయాలు జీవితాలపై ప్రభావం చూపుతుంటాయి.

**ప్రస్తుతం మీరు సింగిల్‌గా ఉన్నారా?మీ వివాహం గురించి సోషల్‌మీడియాలో చాలా వార్తలు వినిపించాయి. ?**

-నాకు పెళ్లి కాలేదు. ప్రస్తుతం చాలా సంతోషంగా ఉన్నాను. నాకు నచ్చినవే సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నాను. నేను ప్రెగ్నెంట్‌నని, పెళ్లయిందని ఇలా రకరకాలుగా ప్రచారం చేశారు. వాటిలో ఏ మాత్రం నిజంలేదు. వాటి గురించి చెప్పాల్సిందంతా సోషల్‌మీడియాలో ఇదివరకే చెప్పాను.

**ప్రస్తుతం చేస్తున్న సినిమాలేవి?**

-తెలుగులో మంచి కథల కోసం ఎదురుచూస్తున్నాను. కొన్ని కథలు విన్నాను. అన్ని ఒకే అయిన తర్వాత ఆ సినిమాల గురించి చెబుతాను.

## రకుల్ ప్రీత్‌కు బుర్ర లేదు..

### శ్రీరెడ్డి ఫైర్





సినీ ఇండస్ట్రీలో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న వివాదాస్పద నటి శ్రీరెడ్డి మరోసారి ఫైర్ అయింది. తాను పోరాటం చేసేటప్పుడు మద్దతివ్వకుండా కొందరు ప్రస్తుతం పబ్లిసిటీ కోసం పోరాటం చేస్తున్నామని చెప్పుకొంటున్నారని విమర్శించింది. రకుల్ ప్రీత్ సింగ్, మంచు లక్ష్మిపై తీవ్ర పదజాలంతో దూషించింది. శ్రీరెడ్డి ఫేస్‌బుక్ లైవ్‌లో చెప్పిన విషయాలు ఆమె మాటల్లోనే. సినీ పరిశ్రమలో లైంగిక వేధింపులపై నేను మాట్లాడినప్పుడు ఎవరూ పట్టించుకోలేదు. నేను మాట్లాడినప్పుడు హీరోయిన్ టాలీవుడ్‌లో అలాంటి వాతావరణం లేదు. నేను చూడలేదు. నాకు అలాంటి సంఘటనలు ఎదురుకాలేదు. నన్ను ఎవరూ వేధింపులకు గురిచేయలేదు అని రకుల్ ప్రీత్ సింగ్ చెప్పింది. మాట మార్చిన రకుల్ బాలీవుడ్‌లో నానా పాటేకర్‌పై తను శ్రీ దత్తా ఆరోపణలు చేసిన తర్వాత తన మాట మార్చింది. అలాంటి ఉండకూడదు. ఉంటే పరిస్థితి మారాలి అంటూ రకుల్ ప్రీత్ మీడియాకు చెప్పింది. అలా రకుల్ మాట్లాడటం సరికాదు అని శ్రీరెడ్డి మండిపడింది. రకుల్ ప్రీత్ బుర్ర పనిచేస్తుందా? ఇలా రెండు రకాలుగా మాట్లాడంపై తగదు. రకుల్ ప్రీత్‌కు బుర్ర పనిచేస్తుందా? ఆమెకు లూజ్ ఉండవచ్చు. ఆమెకు కేవలం డబ్బే ప్రాధాన్యంగా కనిపిస్తున్నది. ఆమె క్యారెక్టర్ లేదు. నాలాంటి మహిళా నటిపై బురద జల్లడం నా ఉద్దేశం కాదు. కానీ ఎవరైనా ఓ సమస్యపై మాట్లాడుతున్నప్పుడు దానికి సపోర్ట్‌గా ఇవ్వకపోయినా.. వ్యతిరేకంగా మాట్లాడకూడదు అని శ్రీరెడ్డి అభిప్రాయపడింది. మీటూ అంటూ పబ్లిసిటీ కోసమేనా? టాలీవుడ్‌లో మాట్లాడినప్పుడు లేదని, బాలీవుడ్‌లో ఉందనే విధంగా చెప్పడం సరికాదు. నేను మాట్లాడినప్పుడు లైంగిక వేధింపులు లేవని చెప్పి.. బాలీవుడ్‌లో బయటపడగానే దానికి సపోర్ట్ తెలుపడం పబ్లిసిటీ కోసమేనా అని శ్రీరెడ్డి ప్రశ్నించింది. మంచులక్ష్మీపై మండిపాటు మీ టూ ఉద్యమంపై మంచు లక్ష్మి స్పందించడంపై శ్రీరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసింది. వైజాగ్ టైమ్స్‌లో మంచు లక్ష్మి స్టేట్ మెంట్ చూశాను. నేను పోరాటం మొదలుపెట్టినప్పుడు మద్దతు ఇవ్వలేదు.

కానీ ఇప్పుడు గ్రూపులు క్రియేట్ చేసి పోరాటం చేస్తున్నామని మంచులక్ష్మి చెప్పడం కరెక్టేనా అని శ్రీరెడ్డి ప్రశ్నించింది. ఉత్తరాది హీరోయిన్లపైనే ప్రేమ తెలుగు అమ్మాయిలకు సమస్యలు ఉంటే పట్టించకోరు. తెలుగు అమ్మాయిలు హీరోయిన్లుగా వస్తే ఆదరించరు. వారికి కేవలం బెంగళూరు, ఉత్తరాది నుంచి వచ్చే వారిని మోస్తుంటారు అని శ్రీరెడ్డి దుయ్యబట్టింది. లైంగిక వేధింపులపై వారు చేస్తున్నది పోరాటం కాదు. కేవలం హడావిడి మాత్రమే.

## మలేషియా డాన్‌గా..



విక్రమ్ సక్సెస్‌ను అందుకొని చాలా కాలమే అయ్యింది. సామిస్క్వేర్‌తో పాటు గత చిత్రాలన్నీ ఆయనకు నిరాశనే మిగిల్చాయి. ప్రస్తుతం హీరో కమల్‌హాసన్ నిర్మిస్తున్న యాక్షన్ థ్రిల్లర్‌లో విక్రమ్ కథానాయకుడిగా నటిస్తున్నారు. తూంగవనం ఫేమ్ రాజేష్ ఎం. సెల్వ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి కడరం కొండన్ అనే పేరును ఖరారుచేశారు. విక్రమ్ ఫస్ట్‌లుక్‌ను ఇటీవలే కమల్‌హాసన్ ట్విట్టర్ ద్వారా విడుదల చేశారు. ఈ ఫస్ట్‌లుక్‌లో చేతులకు సంకెళ్లతో ఒంటిపై విచిత్రమైన టాట్టూలతో సాల్ట్‌పెప్పర్‌లుక్‌లో విక్రమ్ వినూత్నంగా కనిపిస్తున్నారు. మలేషియా నేపథ్యంలో ఈ సినిమా సాగనున్నట్లు తెలిసింది. డాన్ పాత్రలో విక్రమ్ కనిపించబోతున్నట్లు సమాచారం. అక్షర హాసన్ కథానాయికగా నటిస్తున్నది.

## గూఢచారికి సీక్వెల్!



అడివి శేష్ నటించి కథ అందించిన చిత్రం గూఢచారి. తక్కువ బడ్జెట్‌తో అత్యున్నత ప్రమాణాలతో శశికిరణ్ తిక్క తెరకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద అనూహ్య విజయాన్ని సాధించి నిర్మాతకు లాభాల పంట పండించింది. ఈ సినిమా ఇచ్చిన ఉత్సాహంతో దీనికి సీక్వెల్‌ను తెరపైకి తీసుకొచ్చే ప్రయత్నాలు మొదలయ్యాయి. అడివి శేష్ హీరోగా నటిస్తూ కథ అందించనున్నాడు. కాగా ఈ సీక్వెల్‌కు రాహుల్ పాకాల దర్శకత్వం వహించనున్నాడని తెలిసింది. తొలి భాగంలో కీలక పాత్రల్లో నటించిన ప్రకాష్‌రాజ్, సుప్రియ సీక్వెల్‌లోనూ నటించనున్నారని చిత్ర వర్గాల సమాచారం. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ దశలో వున్న ఈ చిత్రాన్ని త్వరలోనే సెట్స్‌పైకి తీసుకురానున్నట్లు తెలిసింది.

## సమస్యల పరిష్కారానికి కృషి : మాలకొండయ్య

### భాజాపా గ్రీవెన్స్‌కు వినతుల వెల్లువ



కాకినాడ : భారతీయ జనతా పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు యెనిమిరెడ్డి మాలకొండయ్య ఆధ్వర్యంలో గ్రీవిన్స్ కార్యక్రమం ఆయన గృహంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు అనేక అర్జీ లు రావడం జరిగింది. ఇందులో ప్రధానంగా తూరంగి పంచాయతీ పరిధిలోని డ్రైవర్స్ కాలనీలో ఎస్సీ కాలనీ కి ఆనుకుని ఉన్న 8 సెంట్ల ఖాళీ స్థలాన్ని లేఅవుట్ సమయంలో 15 సంవత్సరాల క్రితం అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి పంచాయతీ తీర్మానం కూడా చేశారని అయితే ఇప్పుడు ఆ స్థలంలో పట్టాలు ఇచ్చారని కొంత మంది ఇళ్ల నిర్మాణం చేస్తున్నారు. దీనిపై తమకు న్యాయం చేసి ఆ స్థలాన్ని తమకు ఇప్పించాలని కోరారు. ఈ విషయం పై కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇంకా స్థానిక వివేకానంద పార్క్ లో ఇటీవల అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది.అలాగే అంబేద్కర్ విగ్రహం కూడా ఏర్పాటు చేయాలని అందుకు భారతీయ జనతా పార్టీ కూడా సహకరించాలని అంబేద్కర్ సంఘం నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయం పై కార్పొరేషన్ అధికారులు మరియు కలెక్టర్‌కు భాజాపా తరుపున కూడా విన్నవించి విగ్రహం ఏర్పాటు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇంకా జిల్లాలోని సీతానగరం మండలంలో వేల ఎకరాల్లో వరి పండించే రైతులు వరి పొలాలకు పురుగులు పడుతున్నాయని ఫెస్టిసైడ్స్ జల్లితే వరి కంకి కట్టడము లేదని, కల్తీ ఫెస్టిసైడ్స్ వల్లే ఇలా జరిగిందని రైతులు వాపోయారు. వెంటనే ఈ సమస్యను వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నెల రోజులు కావస్తున్నా పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం వెంటనే కలెక్టర్ ద ృష్టికి తీసుకువెళ్లి కంప్లయింట్ చేస్తామని జిల్లా అధ్యక్షులు చెప్పారు. ఇంకా రిలయన్స్ జియో కంపెనీ వారు ఏర్పాటు చేస్తున్న టవర్ లు ఎటువంటి పర్మిషన్ లేకుండా నిర్మాణం చేస్తున్నారు అని దానిని ఎలాగైనా ఆపాలని స్థానిక సాంబమూర్తి నగర్ సివారు గౌతమి నగర్ లో ఒక మహిళ అర్జీ ఇవ్వడం జరిగింది అని, కుటుంబ అవసరాల నిమిత్తం తన ఇంట్లోని ఒక పోర్షన్ అమ్మగ అందులో ఉమ్మడి గోడ మీద ఈ టవర్ నిర్మాణం చేపట్టారని. ఇళ్లు 20 సంవత్సరాల క్రితం నిర్మించిన ది కావడంతో గోడ బలం గా లేదని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశామని వెంటనే అధికారులు జెఎన్టఇయుకె నుండి ఎన్ఒసి తెచ్చుకోవాలి అని అప్పటి వరకు టవర్ నిర్మాణం ఆపాలని ఆర్డర్ ఇచ్చారని అయినాసరే వారు ఆదేశాలు ఖాతరు చేయకుండా నిర్మాణం చేస్తున్నారు అని వాపోయారు. ఈ విషయం పై కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ల వలసిన అవసరం ఉంది అని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీవిన్స్ కన్వీనర్ కెంగం హరి రామ ప్రసాద్ తో పాటు చోడిపల్లి సతీష్,కవికొండల భీమశేఖర్, సంగాని సత్యం, కకొక్కిలిగడ్డ గంగరాజు, చీపూరి వాసు పాల్గొన్నారు.